క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి నాయకులు

భువనగిరిటౌన్ : జూన్ 18,19,20 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం పట్టణంలో సీపీఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) గౌరవ అధ్యక్షుడు యేసు రత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సహదేవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంకి మహేష్, జిల్లా అధ్యక్షుడు కాశపాక దయాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, భాగ్యమ్మ, లక్ష్మయ్య, స్వామి, శాంతి కుమార్, కిష్టమ్మ, కోటశంకర్ పాల్గొన్నారు.

రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహేష్



పులిపలుపుల మహేష్

ఆలేరురూరల్ : తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆలేరు పట్టణానికి చెందిన పులిపలుపుల మహేష్ ఎన్నికయ్యారు.గురువారం రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి గుమరాజా శెట్టి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బాల్ నగర్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షు డు అహ్మద్ బిన్ హంజ అల్ జబిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సంజయ్‌లు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మా ట్లాడుతూఎన్నికకు సహకరించిన జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం చోరీ

రాజాపేట : మండలంలోని రేణికుంట పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకానికి సిద్ధం చేసిపెట్టిన ధాన్యం బస్తాలు చోరీ అయినట్లు రైతు కొక్కొండ సిద్దులు శుక్రవారం తెలిపాడు. వివరాలు.. సిద్దులు తాను పండించిన 70 బస్తాల ధాన్యాన్ని రేణికుంట ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకానికి సిద్ధం చేసి వర్షానికి తడవకుండా టార్పిలిన్ కప్పి గురువారం రాత్రి ఇంటికి వెళ్లాడు. కాగా మరుసటి రోజు వచ్చి చూసేసరికి రెండు బస్తాల ధాన్యం చోరీకి గురైనట్లు గుర్తించాడు. ఈ విషయమై కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఫిర్యాదు చేశానని, తనకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరాడు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

మోటకొండూర్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చాడ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రానికి ఆయన తన సొంత నిధులతో ఫర్నీచర్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాడ శశిధర్‌రెడ్డి, బొడిగె బిక్షపతి, పబ్బతి జయంత్‌రెడ్డి, ఎలిమినేటి జంగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ హారిక, ఏఎన్‌ఎం అరుణ, ఎంపీహెచ్ఏఎంఎల్ సైదులు, మంజుల, రమ, పుష్ప, ధనమ్మ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని రాజన్నగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయ ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన ఉత్సవాలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, వనం స్వామి, సోమ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి

గుండాల : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలను సరి చేస్తున్న సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విద్యుత్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మోత్కూరు ఏడీఏ బాలు నాయక్, ఏఈ జి.శశిధర్, లైన్‌మెన్ అంజయ్య, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కాలేరు వీరేష్‌కు నివాళి

రామన్నపేట : మండలకేంద్రానికి చెందిన కాలేరు వీరేష్ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. అనంతరం వీరేష్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎండీ రెహాన్, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, ఆకవరపు మధుబాబు, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ అక్రం, జెల్ల వెంకటేష్, మినుముల సందీప్, కేశవదాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడ్రన్ ధోబీఘాట్ పనుల్లో జాప్యం

- ఆధునిక ధోబీఘాట్ నిర్మాణానికి రూ. 2కోట్లు మంజూరు
- సకాలంలో బిల్లులు రాక అర్ధంతరంగా నిలిచిన పనులు
- త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని రజకుల వేడుకోలు



స్లాబ్ దశలో నిలిచిన ధోబీఘాట్ నిర్మాణ పనులు

భూదాన్‌పోచంపల్లి : రజకుల కులవృత్తిని ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం చేపట్టిన మోడ్రన్ ధోబీఘాట్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రజక వృత్తిలో పాతతరం తప్పా నేటి యువత ఆసక్తిని కనబర్చడం లేదు. బట్టలు ఉతకడానికి బావులు, చెరువులు, కాలువల వద్దకు పోయి ఉతకాలంటే వారికి అధిక శ్రమభారం కలుగుతుంది. అదీకాక మురికినీటితో ఉతకడం వల్ల రజకులు అనారోగ్యంబారిన పడుతున్నారు. వీటిన్నంటికీ చెక్ పెట్టడానికి గత ప్రభుత్వం మున్సిపాలిటీకి అత్యాధునిక యాంత్రీకృత ధోబీఘాట్లను నిర్మించేందుకు నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా ఏడాదిన్నర క్రితం తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీయూఎఫ్ఐడీసీ) కింద ఆధునిక యాంత్రీకృత ధోబీఘాట్ నిర్మాణానికి రూ. 2కోట్ల నిధులను మంజూరు చేసింది. ధోబీఘాట్ ను నిర్మించే బాధ్యతను పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అప్పగించింది. దీంతో ఏడాది కిత్రం నిర్మాణ పనులను ప్రారంభించారు. స్లాబ్ దశ వరకు పనులు పూర్తయ్యాయి. సకాలంలో బిల్లులురాక పనులు అర్ధాంతరంగా నిలచిపోయాయి.

సకల సదుపాయాలు..

మోడ్రన్ దోబీఘాట్‌లో రజకుల శ్రమ భారం తగ్గించి పనిని సులభతరం చేసే ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేస్తారు. ముఖ్యంగా వాషింగ్ మిషన్లు, బట్టలు ఆరబెట్టడానికి ఎయిర్ డ్రయర్లు, స్పిన్నర్లు, స్టీమ్ బాయిలర్స్, ఐర న్ మిషన్లు ఉంటాయి. ఒకేసారి 60 మంది రజకులు పనిచేసే అవకాశం ఉంది. అలాగే గంటకు 240 బట్టల చొప్పున రోజుకు 2500 బట్టలు ఉతికి ఇస్త్రీ చేసే సౌలభ్యం ఉంటుంది.

పనులు పూర్తిచేయాలి



పట్టణ కేంద్రంలో రజక వృత్తిపై ఆధారపడి 200 కుటుంబాలు జీవనాన్ని సాగిస్తున్నాయి. పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న ఆధునిక ధోబీఘాట్ పనులు కేవలం స్లాబ్‌వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయి. పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావాలి.

– చేరాల చిన్న నర్సింహ, రజక సంఘం నాయకుడు

విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకోవాలి



మోత్కూరు : రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ అశోక్

మోత్కూరు : రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని దాచారం గ్రామంలో విత్తనాల కొనుగోలు చేసేటప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత దుకాణదారుడి నుంచి రసీదును తప్పక తీసుకోవాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు విత్తన సంచి మీద కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, ధరను పరిశీలించి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పరమేష్, సురేష్, మహేష్, సుధాకర్‌రెడ్డి, నాగరాజు, రవి, మాధవరెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి

రామన్నపేట : లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనాలని మండల వ్యవసాయాధికారిణి పద్మజ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను పంట దిగుబడి వచ్చే వరకు భద్రపరచు కోవాలన్నారు.

తైబజార్ వసూలు చేయొద్దు

భువనగిరిటౌన్ : వాణిజ్య, వ్యాపార వస్తువులు సరఫరా చేస్తున్న వాహనాల నుంచి తైబజార్ వసూలు చేయవద్దని, ఎవరైనా అడిగినా చెల్లించవద్దని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గూడ్స్ వాహనాలకు తైబజార్ రద్దు చేయడం జరిగిందని, ఎవరైనా వసూళ్లకు పాల్పడితే రశీదుతో నేరుగా మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. 2024 – 25 సంవత్సరానికి గాను తైబజార్ వేలం వేయగా గతంలో తీసుకున్న వ్యక్తి హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని తెలిపారు. వీధి వ్యాపారం చేసుకునే వాళ్ల నుంచి మాత్రమే రుసుం వసూలు చేయాలని, కానీ, నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.

వైభవంగా కాటమయ్య బోనాల మహోత్సవం



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం కాటమయ్య బోనాల మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించారు. వేడుకల్లో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాటిపాముల శేఖర్, స్వామి, తాటిపాముల శివక్రిష్ణ, జంగయ్య, లింగస్వామి, తాటిపాముల లింగయ్య, ఎల్లయ్య, జన్నయ్య, శ్రీశైలం, మహేష్, వెంకటేష్, కిరణ్, పాలెం స్వామి, మధు, వెంకటేష్, సత్తయ్య, రంగయ్య, రాజు, శ్రీకాంత్, నర్సింహ బీజేపీ నాయకులు నకిరేకంటి మొగులయ్య, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, పల్లపు దుర్గయ్య, మిర్యాల రాజ్‌కుమార్, వనం అంజయ్య, బండ మధుకర్‌రెడ్డి, పున్న రమేష్, జంగిలి సత్యనారాయణ, అక్కెనపల్లి సైదులు పాల్గొన్నారు.

ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేయాలి



మోటకొండూర్ : సమావేశంలో మాట్లాడుతున్న పాదూరి కరుణ



భూదాన్‌పోచంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

మోటకొండూర్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ పాదూరి కరుణ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేషం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తండ కృష్ణగౌడ్, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, పీసరి తిరుమలరెడ్డి, రవీందర్, గాజుల బాలరాజు, ఆలేటి నాగరాజు, సతీష్, అశోక్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపునకు కృషిచేయాలి

తుర్కపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాదూరి కరుణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శత్రునాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, సైదులు, వెంకటేశం, లక్ష్మీనారాయణ, చిన్న చలమయ్య, పాండు, కనకయ్య, భాను వేణు పాల్గొన్నారు.

వలిగొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లోని ఉద్యోగులను కలిసి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, లింగ స్వామీ, కందుల తానేషా, దయాకర్, నాగరాజు, మల్లేశం, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఘట్కేసర్ ఎంపీపీ, భువనగిరి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పోచంపల్లి, జలాల్‌పురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, చేనేత సెల్‌జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం, పిట్టల అశోక్, మండల అధ్యక్షుడు రాజు యాదవ్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, ఏలే శ్రీనివాస్, ఇడెం సాయి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ దళితమోర్చా విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, వనం అంజయ్య, ఎ.సురేష్, పెండెం శ్రీనివాస్, ఘట్క శ్రీనివాస్, ముగ్గు నర్సింహ, బట్టె రమేష్, ఎం.శంకర్, గణేష్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అనంతారం, సుద్దాల, రామారం గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో దొంతి నర్సింహ రెడ్డి, మరాఠి బీరప్ప, మధన్‌మోహన్‌రెడ్డి, గంగాపురం రమేష్, రుద్రయ్య, బాలయ్య, మల్లారెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కాశీనాథ్, ఇంద్రారెడ్డి, బొట్టు కృష్ణయ్య, సత్యనారాయణ, కుమారస్వామి, లింగం పాల్గొన్నారు.

మోత్కూరు : బీజేపీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు భూరెడ్డి జనమే జయరెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు దంతూరి భాను, నాయకులు బిళ్లపాటి మహేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్, మచ్చగిరి, బండారు భాను, తంగెళ్లపల్లి శేఖర్, శ్రీకాంత్‌చారి, దినేష్, తిరుపతిరెడ్డి, దామెర నవీన్, గణేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌ను గెలిపించాలని బీజేపీ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు లక్ష్మీదేవికాల్వలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు, మాజీ అధ్యక్షుడు మేకల ఇమ్మానియల్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థుడిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలి

చౌటుప్పల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమర్థుడిని ఎన్నుకోవాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్, బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గోకుల్ రామారావు అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులను కలిసి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ లీగల్‌సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బాల్యం వెంకటాచలపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రవీందర్ విశ్వనాథ్, జనార్దన్, విజయభాస్కర్‌రెడ్డి, రాఖేష్‌రెడ్డి, నారాయణ, శ్రీకాంత్, శ్రీనివాస్, ముత్యాల సత్తిరెడ్డి, పిట్టల భిక్షమయ్య, రాధాకిషన్‌రావు, రమేష్, రాఘవేంద్ర, జంగయ్య, ఖయ్యూం, నర్సింహ, పరమేష్, స్వాతి, వెంకటయ్య, జక్కర్తి శేఖర్, రవీందర్ పాల్గొన్నారు. అదేవిధంగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పాండు, వెంకట్‌రెడ్డి, రమాకాంత్, బింగి వంశీనాథ్ పాల్గొన్నారు.

భువనగిరి క్రైమ్ : బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బీజేపీ లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ రామారావు అన్నారు. పట్టణంలోని బార్ కౌన్సిల్‌లో శుక్రవారం పలువురు న్యాయవాదులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ వంగేటి విజయభాస్కర్ రెడ్డి, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, సుదగాని రవికుమార్, బబ్బూరి హరినాథ్ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి



గుండాల : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



భువనగిరి : ప్రచార కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి



భువనగిరి : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

గుండాల : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్, గుజ్జ యుగేందర్‌రావు, తుంగ బాలు, ఎంపీపీ తాండ్ర అమరావతి, మండల పార్టీ అధ్యక్షులు ఎండీ ఖలీల్, కె.రాములు, ఎం.శ్రీనివాస్, ఎ.రంజిత్‌రెడ్డి, కె.దయాకర్, సోమన్న, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలి

భువనగిరి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డిలు పట్టణంలోని పలు కళాశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జడల అమరేందర్, బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏవీ కి రణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, తాడెం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం, తాజ్‌పూర్, కూనూరు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, బాతిక అశోక్, పాశం మహేష్, నీలం వెంకటేష్, నీలం సుదర్శన్, మాకోరు శివ యాదవ్, శ్రీరాం శరత్, దేవనబోయిన వీరేష్ యాదవ్, వడి కర్ణాకర్, నరేష్, బుగ్గ శంకర్, మోత్కూరి మహేందర్, కరుణాకర్ పాల్గొన్నారు.

నల్లమల గిరిప్రసాద్ ఆశయ సాధనకు కృషిచేయాలి



భువనగిరిటౌన్ : గిరిప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

మోత్కూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ ఆశయసాధన కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవన్‌లో నల్లమల గిరిప్రసాద్ 27వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రాములు, బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పోచం కన్నయ్య, నాయకులు గౌలుసుల యాదగిరి, జంగ నర్సయ్య, తాడూరి లక్ష్మీనర్సయ్య, అశోక్, ప్రశాంత్, అన్నెపు కిష్టయ్య, అంజయ్య, మచ్చగిరి పాల్గొన్నారు.

గిరిప్రసాద్‌కు నివాళి

భువనగిరిటౌన్ : పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ వర్ధంతిని సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, యేసు రత్నం మార్పాక అనిల్ కుమార్, దాసరి లక్ష్మయ్య ,కోట శంకర్, పాశపాక దయాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, ఎల్లంకి మహేష్, శాంతి కుమార్, శంకరమ్మ, భాగ్యమ్మ, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లమల్ల గిరిప్రసాద్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరి ప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, ఎడిజర్ల సాయిలు, వడ్లకొండ భారతమ్మ, మురళి,యాదయ్య పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10 వేల వేతనం ఇవ్వాలి

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ. 10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయ భాగ్య అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ హామీలు అమలు చేయని పక్షంలో జూలై 10న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్‌ల ఎదుట ధర్నాలు చేపడుతామన్నారు. జీఓనంబర్ 8 ప్రకారం వేతనాలను ఏరియర్స్‌తో సహ చెల్లించాలని, పెండింగ్ బిల్లులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం,పున్నమ్మ, స్వరూప,సుజాత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లిలో ఈదురుగాలుల బీభత్సం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. బలమైన ఈదురుగాలులకు 13 ఇళ్లు ధ్వంసమయ్యాయి. గ్రామానికి చెందిన సుర్వి ముత్యాలు, గంగపురం వెంకటయ్య, ఆమనగంటి బాలయ్య, సుర్వి యాదయ్య, రాజన్న పర్వతాలు, మాదుగుల హరిబాబు, కాటెపల్లి మల్లయ్య, కొమిరె యాదయ్య, రత్నం బిక్షం, కాసుల సత్తయ్య, గుడుగుంట్ల మధు, ఆమనగంటి శంకరయ్య ఇంటి పైకప్పు రేకులు లేచిపోయాయి. కరెంట్ స్తంభం కూలి టాటాఏస్ వాహనంపై పడడంతో వాహనం అద్దాలు పగిలాయి. విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

పట్టభద్రులు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



బీబీనగర్ : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

బీబీనగర్ : పట్టభద్రులు తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలువురు పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్‌రెడ్డి, పోటోళ్ల శ్యాంగౌడ్, సురకంటి సత్తిరెడ్డి, ఎంపీటీసీ గోలి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, లక్ష్మయ్య, సందిగారి బస్వయ్య, ఆగమయ్య, పంజాల వెంకటేశ్ గౌడ్, ఆలేటి రాము, కొండల్, కిషోర్ రెడ్డి, వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పట్టభద్రులను, గాయత్రిపాఠశాలలోని పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, గుర్రం లక్ష్మా రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, సంజీవ రెడ్డి, బెలిద నాగేశ్వర్, బాతరాజు బాల నర్సింహ, బోళ్ల శ్రీనివాస్, బంతిని సహదేవ, గరిసె రవి, పోలేపాక జానకీరాములు, పల్లెర్ల సుధాకర్ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను చట్ట సభలకు పంపాలి

మోత్కూరు : ప్రశ్నించే గొంతుకను చట్టసభలకు పంపాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మోత్కూరులోని ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, అవిలుమల్లు, గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, వెంకన్న, శ్రీను, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మోత్కూరు : తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, అవిలుమల్లు, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు కుడికాల సృజన, తడక రమేశ్, కర్నాటి బాలరాజు, వేముల పాండు, సూరెపల్లి రాము, సుధాకర్, కుక్క కుమార్, చెరుకు నరేశ్, ఎడ్ల లింగస్వామి, కుక్క దానయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలి

ఆలేరురూరల్ : తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆ పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎ ఎజాజ్, నల్లమాస రమేష్, గ్యార సురేష్, వెంకటేష్ శేఖర్, జావీద్, వరప్రసాద్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామంలో శుక్రవారం తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిన్న సత్తయ్య, సంజీవ, పాండాల శరత్, షేక్ మహబూబ్, షేక్ శామీర్ బాబు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 401, 402 పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ వి. రవికుమార్ శుక్రవారం సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 1563 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆ యన వెంట ఆర్ఐ వై. మల్లిఖార్జున్‌రావు తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

భువనగిరి : ఓబీసీ రిజర్వేషన్ కోటాపై కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ బీజేపీ నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక జ్యోతిభాపూలే విగ్రహం ఎదుట స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడారు. కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును దేశవ్యాప్తంగా వర్తింపజేయాలన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,నాయకులు ఉషాకిరణ్, వేణుమాధవ్, గిరిచారి, రత్నపురం బలరాం, సుర్వి శ్రీనివాస్, చందామహేందర్ గుప్తా, నీలం రమేష్, కోటేష్, ఉడుత భాస్కర్, నర్సింహ్మాచారి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పార్టీకోసం కష్టపడే వారికే ప్రాధాన్యం ఇవ్వాలి

చౌటుప్పల్ : బీఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు రాఘవ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన సొంత మనుషులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులకే ప్రాధాన్యత ఇచ్చారని వారంతా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరారని గుర్తు చేశారు. ఇప్పటికైనా నిజమైన బీఆర్ఎస్ కార్యకర్తలను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో బంగారు వెంకటేష్, చాపల రవిశంకర్, ముదిరెడ్డి సాయి, పురుషోత్తం, రాఖేష్, గణేష్, మశ్చేందర్, చింటు, తదితరులు ఉన్నారు.